ఫిబ్రవరిలో వస్తున్న భైరవకోన



సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందుతున్న ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరుపేరు భైరవకోన'. వీఐ ఆనంద్ దర్శకత్వంలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పకులు. ఈ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నట్లు బుధవారం చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకొని గంభీరంగా కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచింది. అతీంద్రియ శక్తులకు సంబంధించిన అంశాల చుట్టూ అల్లుకున్న కథ ఇదని మేకర్స్ తెలిపారు. వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించారు. సినిమాటోగ్రఫీ: ఛోటా కె. ప్రసాద్.

దేవకీ నందన వాసుదేవ



'ఈ కథకి 'దేవకీ నందన వాసుదేవ' సరైన టైటిల్. ఈ కథకోసం రెండేళ్లు వర్క్ చేశాను. నాకంటే బాగా తీయగలడనే నమ్మకంతో అర్జున్‌కి ఈ కథ ఇచ్చాను. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రాగారి మాటలు ఈ సినిమాకు పెద్ద ఎస్సెట్. అద్భుతమైన సంభాషణలు అందించారాయన. భీమ్స్ మంచి పాటలు ఇచ్చారు. పాత్రలకు తగ్గట్టు ఆర్టిస్టులు సెట్ అయ్యారు. ఇంత మాస్ పాత్రను అశోక్ ఎలా చేస్తాడా అనుకున్నాను. రషస్ చూశాక షాక్ అయ్యాను. చాలా సర్‌ప్రైజ్ ఇచ్చాడు' అని ప్రశాంత్ వర్మ అన్నారు. ఆయన కథతో అశోక్ గల్లా కథానాయకుడిగా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రానికి 'దేవకీ నందన వాసుదేవ' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. వారణాసి మానస కథానాయిక. సోమినేని బాలకృష్ణ నిర్మాత. ఈ చిత్రం టీజర్‌ని బుధవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌వర్మ మాట్లాడారు. 'ప్రశాంత్‌వర్మ అద్భుతమైన కథ, సాయిమాధవ్‌గారి సంభాషణలు, అర్జున్ దర్శకత్వ ప్రతిభ ఇవన్నీ ఈ సినిమాను నెక్స్ట్ లెవల్లో నిలబెట్టాయి. ఆ ప్రభావం రేపు థియేటర్లలో చూస్తారు.' అని అశోక్ గల్లా నమ్మకంగా చెప్పారు. బాలకృష్ణ రాజీ పడకుండా సినిమాను నిర్మిస్తున్నారని, సాయిమాధవ్ మాటలు, భీమ్స్ పాటలు అలరిస్తాయని దర్శకుడు చెప్పారు. కృష్ణగారి కుటుంబం నుంచి వచ్చిన అశోక్ తప్పకుండా సూపర్‌స్టార్ అవుతాడని సాయిమాధవ్ బుర్రా నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందం మాట్లాడారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/CIIl4Mq లో చదవండి.

సంక్రాంతికి మరో సూపర్‌హిట్ ఖాయం



'తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండుగ. ప్రేక్షకులు గతంలో నా సంక్రాంతి సినిమాలను గొప్ప హిట్ చేశారు. ఇప్పుడు 'నా సామిరంగ' చిత్రాన్ని కూడా అదే రీతిలో ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఈ సారి పండుగకు కిష్టయ్య వస్తున్నాడు. 'నా సామిరంగ' అంటూ బాక్సాఫీసును కొట్టబోతున్నాడు' అని నాగార్జున అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'నా సామిరంగ' చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ దర్శకుడు. చిత్రబృందం బుధవారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నాయి. అన్నింటినీ ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నాను. నాన్నగారి ఆజ్ఞగా భావించి 'నా సామిరంగ' చిత్రం చేశాను. కీరవాణి అద్భుతమైన పాటలు ఇచ్చారు. మూడు నెలల్లో ఈ సినిమాను పూర్తి చేయడం ఒక రికార్డు' అని తెలిపారు. అల్లరి నరేశ్ మాట్లాడుతూ 'చిన్నతనం నుంచి నేను నాగార్జున గారికి అభిమానిని. ఈలలు వేస్తూ థియేటర్లలో ఆయన సినిమాలు చూశాను. కీరవాణి, చంద్రబోస్ గారు మా టీంకు అండగా నిలిచారు' అని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ 'నాగార్జున గారితో కలసి నటించడం మరచిపోలేని అనుభవం. అక్కినేని అభిమానులందరూ ఈ సారి థియేటర్లలో పండుగ చేసుకోవడం ఖాయం' అన్నారు. విజయ్ బిన్నీ మాట్లాడుతూ 'చాలా తక్కువ టైంలో మంచి క్వాలిటీతో సినిమాను పూర్తి చేశాం. నా సాంగ్స్ చూసి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నాగార్జున గారికి రుణపడి ఉంటాను. యూనిట్‌లో ప్రతి ఒక్కరి సహకారంతో సినిమాను అనుకున్న విధంగా తెరకెక్కించగలిగాను' అన్నారు. కీరవాణి మాట్లాడుతూ 'కొత్త ప్రతిభను గుర్తించి అవకాశాలు ఇవ్వడంలో నాగార్జున ముందుంటారు. 'నా సామిరంగ'తో విజయ్ దర్శకుడిగా హిట్ అందుకోవాలి' అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి నాగార్జున గారు నన్ను ఆహ్వానించడమే గొప్ప గౌరవం అని చంద్రబోస్ తెలిపారు. నాగార్జున గారి లాంటి స్టార్‌తో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆశికా రంగనాథ్ చెప్పారు.

అంజమ్మ అందరికీ నచ్చుతుంది



'హీరోయిన్ అనిపించుకోవడం కంటే మంచి నటి అనిపించుకోవడమే నాకిష్టం. హీరోయిన్ అని ట్యాగ్ తగిలిస్తే ఆనందపడిపోయే టైప్ కాదు నేను' అంటూ చెప్పుకొచ్చారు వరలక్ష్మి శరత్‌కుమార్. తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హను-మాన్'. కె.నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా అందులో కీలకపాత్ర పోషించిన వరలక్ష్మి శరత్‌కుమార్ విలేకరులతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

● ప్రశాంత్‌వర్మ ఈ కథ చెప్పినప్పుడు కచ్చితంగా చేయాల్సిన కథ అనిపించింది. ఈ సినిమాలో నా పాత్రపేరు అంజమ్మ. నేనూ, తేజా అక్కాతమ్ముళ్లం. మాపై తీసిన సరదా సన్నివేశాలు చక్కటి వినోదాన్ని పంచుతాయి. ఇది సూపర్‌హీరో కాన్సెప్ట్‌లో తెరకెక్కిన సినిమా. నేను కూడా ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ వుండే యాక్షన్ సీక్వెన్స్ అది. ప్రశాంత్‌వర్మ ఎంత అద్భుతంగా ఈ కథ చెప్పాడో, అంత అద్భుతంగా తీశాడు. చిన్న సినిమాగా మొదలైన ఈసినిమా.. ఇంతింతై, వటుడింతై అన్నట్టు ఇంత పెద్ద స్కేల్‌లో గ్రాండ్‌గా రావడం చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకుల్లో కూడా పాజిటివ్ బజ్ ఉంది.

● నిర్మాత నిరంజన్‌రెడ్డికి హ్యాట్సాఫ్ చెప్పాలి. 'హను-మాన్' అద్భుతంగా నిర్మించారు. దర్శకుడి విజన్‌ని అర్థం చేసుకునే నిర్మాత దొరకడం టీమ్ అదృష్టం. సినిమా ఒప్పుకున్న రోజున చిన్న సినిమా అనుకున్నాను. తొలిరోజు సెట్‌లోకి అడుగుపెట్టగానే ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్స్ కనిపించాయి. అప్పుడర్థమైంది ఇది చిన్న సినిమా కాదు అని. ఏ విషయంలోనూ నిర్మాత రాజీ పడలేదు.

దిక్సూచి
DIKSUCHI



భారత రాజ్యాంగం - ముఖ్య చట్టాలు

పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు 'భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం', 'రాజ్యాంగ పరిషత్' అంశాలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. తొలుత రాజ్యాంగంలోని అన్ని అంశాలను అర్థం చేసుకోవాలి. ఆ తరవాత భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం, రాజ్యాంగ పరిషత్ అనే అంశాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి.

పిట్ ఇండియా చట్టం-1784: ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీ కార్యకలాపాలను రెండు రకాలుగా విభజించారు.

1) బోర్డ్ ఆఫ్ కంట్రోల్: పరిపాలనా వ్యవహారాలను పరివేక్షిస్తుంది. దీనిలో ఆరుగురు సభ్యులు ఉంటారు.

2) కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్: వీరు వ్యాపార, వాణిజ్య అవసరాలను నియంత్రిస్తారు.

బోర్డ్ ఆఫ్ కంట్రోల్, కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ వ్యవస్థల ఏర్పాటు దేశంలో పార్లమెంటేతర నియంత్రణనే కాక ద్వంద్వ పాలనకు కూడా పునాది వేసింది.

1773 రెగ్యులేటింగ్ చట్టం ద్వారా గవర్నర్ జనరల్‌కు సలహా ఇవ్వడానికి కౌన్సిల్ ఆఫ్ ఫోర్ అనే నలుగురు సభ్యుల కార్యనిర్వాహక మండలి ఉండేది. పిట్స్ ఇండియా చట్టం ద్వారా సభ్యులను ముగ్గురికి తగ్గించారు. ఈ చట్టం ద్వారానే దేశంలో బ్రిటిష్ పాలిత ప్రాంతాలు అనే పదం బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది. పిట్స్ ఇండియా చట్టం అనంతరం 1793, 1813, 1833, 1853 చార్టర్ చట్టాలు చేశారు.

చార్టర్ చట్టం-1793: 1773 రెగ్యులేటింగ్ చట్టం చేసిన తరవాత బ్రిటిష్ పార్లమెంటు ప్రతి 20 సంవత్సరాలకు ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో కొనసాగడానికి సంబంధించిన అనుమతిని పునఃపరిశీలించాలని భావించింది. కానీ రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాల దృష్ట్యా 1784లో పిట్స్ ఇండియా చట్టాన్ని చేశారు. అనంతరం(1773 నుంచి 1853 వరకు) బ్రిటిష్ పార్లమెంటు ఈస్టిండియా కంపెనీని క్రమబద్ధీకరించడం, నియంత్రించడానికి ప్రతి 20 సంవత్సరాలకు ఒక చట్టాన్ని చేసింది.

చట్టంలోని ముఖ్యాంశాలు

1) ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీకి భారతదేశంలో 20 సంవత్సరాలు వ్యాపారం చేసుకునే అవకాశాన్ని పొడిగించారు.
2) కంపెనీ వ్యవహారాల వార్షిక నివేదికను బ్రిటన్ పార్లమెంటుకు సమర్పించాలి.
3) గవర్నర్ జనరల్‌కు కౌన్సిల్ తీర్మానాలపై వీటో అధికారాన్ని కల్పించారు.
4) కంపెనీకి వచ్చే లాభాల నుంచే ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించాలి.
5) మున్సిపాలిటీలకు చట్టబద్ధత కల్పించారు.
6) భారతీయులకు సంబంధించిన వారి ఆస్తులు, వివాహం, వారసత్వం, మతం మొదలైన అంశాల్లో బ్రిటిష్ పార్లమెంటు చేసే చట్టాలతోపాటు గవర్నర్ జనరల్ రూపొందించిన నియమాలకు సమానమైన విలువ ఉంటుంది.

చార్టర్ చట్టం-1813: ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీకి 20 సంవత్సరాల వ్యాపార అనుమతి ఇచ్చారు. ఈస్టిండియా కంపెనీలో భారతీయులకు కూడా ఉద్యోగావకాశాలు కల్పించారు. భారతదేశ వ్యాపారంపై ఈస్టిండియా కంపెనీ గుత్తాధిపత్యం (చైనాతో తేయాకు వ్యాపారం మినహా)పోయింది. ప్రతి బ్రిటిష్ పౌరునికి ఇండియాలో వ్యాపార స్వేచ్ఛ కల్పించారు. క్రైస్తవ మిషనరీలు ఇండియాకు వచ్చాయి. స్థానిక సంస్థలకు పన్నులు విధించే అధికారాన్ని కల్పించారు. ఇండియాలో విద్యా వ్యాప్తికి ఒక లక్ష రూపాయలు కేటాయించారు.

చార్టర్ చట్టం-1833: ఈస్టిండియా కంపెనీకి మరో 20 సంవత్సరాలు వ్యాపార అనుమతి ఇచ్చారు. బెంగాల్ గవర్నర్ జనరల్ పదవిని, భారత గవర్నర్ జనరల్‌గా పదోన్నతులు కల్పించారు. మొదటి భారత గవర్నర్ జనరల్- విలియం బెంటింక్. సివిల్ సర్వీస్ పరీక్షల్లో భారతీయులకు ప్రవేశం కల్పించారు. కానీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వ్యతిరేకత వల్ల దీని అమలు ఆగిపోయింది. గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలి సభ్యుల సంఖ్యను నాలుగుకి పెంచారు. గవర్నర్ కౌన్సిల్‌లో ఒక న్యాయ నిపుణుడైన సభ్యుడిని ఏర్పాటు చేశారు. న్యాయ సభ్యునిగా నియమించిన మొదటి వ్యక్తి - లార్డ్ మెకాలే. ఈయనే భారత 'లా కమిషన్' చైర్మన్‌గా నియమితులయ్యారు.

చార్టర్ చట్టం-1853: బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి 20 సంవత్సరాల వ్యాపార అనుమతిని పొడిగించలేదు. ఇండియాలో సివిల్ సర్వీసులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. శాసన నిర్మాణంలో భారతీయులకు అవకాశం కల్పించారు. కానీ తుది నిర్ణయం గవర్నర్‌దే. గవర్నర్ జనరల్ విధులను రెండుగా విభజించారు. అవి- 1) శాసన నిర్మాణ విధులు 2) కార్యనిర్వాహక విధులు. అలాగే లా కమిషన్ సిఫార్సులను ప్రకటించారు. అవి- 1) 1859- సివిల్ వివాదాల చట్టం అమలులోకి వచ్చింది(సీపీసీ) 2) 1860- భారత పీనల్‌కోడ్ అమలులోకి వచ్చింది(ఐపీసీ) 3) 1861- క్రిమినల్ చట్టం అమలులోకి వచ్చింది(సీఆర్‌పీసీ). కానీ కంపెనీ హక్కులను పొడిగించే అంశాన్ని ప్రస్తావించలేదు.


భారత రాజ్యాంగచట్టం-1858: ఈ చట్టం ద్వారా దేశంలో ఈస్టిండియా కంపెనీ పాలన అంతమై నేరుగా బ్రిటిష్ పాలన ప్రారంభమైంది. ఈ చట్టంలో బ్రిటిష్ రాణి భారతదేశానికి కూడా మహారాణియే అని ప్రకటించడం ద్వారా దేశంలోని సంస్థానాలు కూడా బ్రిటిష్ ప్రభుత్వం అధికారాన్ని ఒప్పుకోవాల్సి వచ్చింది. భారత గవర్నర్ జనరల్‌ను వైస్రాయ్‌గా మార్చారు. మొదటి వైస్రాయ్ 'లార్డ్ కానింగ్'(చివరి భారత గవర్నర్ జనరల్). 1857 సిపాయిల తిరుగుబాటు కాలంలో గవర్నర్ జనరల్- కానింగ్. బ్రిటన్ మహారాణి భారతదేశానికి కూడా మహారాణియే. బ్రిటిష్ ప్రభుత్వంలో భారత వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటు జరిగింది. మొదటి భారత వ్యవహారాల మంత్రి, భారత కార్యదర్శి - రిచర్డ్ స్టాన్లీ. భారతదేశం తొలిసారిగా బ్రిటిష్ ప్రత్యక్ష పాలనలోకి వెళ్లింది. 1858 నవంబరు 1న మొదటి విక్టోరియా రాణి ఒక చారిత్రాత్మక ప్రకటన చేసింది. 'భారత ప్రజల అభ్యుదయమే మాకు బలం, వారి కృతజ్ఞతే మాకు పారితోషికం, సర్వశక్తి సంపన్నుడైన భగవంతుడు మాకు, మా ఉద్యోగులకు, భారత ప్రజలకు సేవ చేయడానికి శక్తి సామర్థ్యాలు ఇచ్చు గాక'. భారత వ్యవహారాల మంత్రిత్వపు శాఖ భారత కౌన్సిల్ సభ్యుల సలహా మేరకు పనిచేస్తుంది. ఈ చట్టం ప్రకారం భారతదేశ పాలనా వ్యవస్థ మౌలిక స్థాయిలో ఏర్పడింది.

వి.చైతన్యదేవ్,
పోటీ పరీక్షల నిపుణులు



'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/WeVeLPnలో చదవండి.

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పీజీ ప్రోగ్రామ్‌లు



ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీకేజీపీ)- 'మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్‌ఆర్‌ఎం)', 'మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఎంబీఏ)', 'మాస్టర్ ఇన్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఎంఎంఎస్‌టీ)' ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇవి ఫుల్ టైం రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లు. ● **వెబ్‌సైట్:** iitkgp.ac.in

ఎంహెచ్‌ఆర్‌ఎం

సంస్థ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఈ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తోంది. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ప్రోగ్రామ్‌లో భాగంగా వింటర్, సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లు ఉంటాయి.

● **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 25

ఎంబీఏ

సంస్థ ఆధ్వర్యంలోని వినోద్ గుప్త స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఈ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లకుగాను మొత్తం 91 క్రెడిట్స్ నిర్దేశించారు. మొత్తం 200 సీట్లు ఉన్నాయి.

● **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5

ఎంఎంఎస్‌టీ

ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఇందులో ఆరు సెమిస్టర్లు ఉంటాయి. మెడికల్ సైన్సెస్‌లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వినియోగానికి సంబంధించి శిక్షణ ఇస్తారు. సైన్స్-ఇంజనీరింగ్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా కోర్ సబ్జెక్టులు, ఎలక్టివ్ సబ్జెక్టులు, సెమినార్‌లు, ప్రాజెక్ట్ వర్క్‌లు ఉంటాయి. వీటికి సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

● **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 31

ఐఐటీబీ - మోనాష్‌లో పీహెచ్‌డీ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే, మోనాష్ యూనివర్సిటీ(ఆస్ట్రేలియా) ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటీబీ-మోనాష్ రీసెర్చ్ అకాడమీ' పీహెచ్‌డీ 2024 జూన్ సెషన్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. గేట్ వ్యాలిడ్ స్కోర్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రోగ్రామ్ వ్యవధి మూడు నుంచి నాలుగేళ్ల వరకు ఉంటుంది.

రీసెర్చ్ థీమ్స్

- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటేషనల్ మోడలింగ్
- క్లీన్ ఎనర్జీ
- హెల్త్ సైన్సెస్
- స్మార్ట్ మెటీరియల్స్
- సస్టయినబుల్ సొసైటీస్ అండ్ మేనేజ్‌మెంట్
- సర్క్యులర్ ఎకానమీ
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 26
- **వెబ్‌సైట్:** iitbmonash.org





వైరస్ సోకిన మిర్చి మొక్క

మిర్చిపై.. తెగుళ్ల దాడి

- భారీగా తగ్గనున్న దిగుబడులు
- పూతతో పాటు రాలిపోతున్న కాయలు
- చలికాలం ఆరంభం నుంచి పెరిగిన ఉధృతి
- పెట్టుబడులూ తిరిగిరావని రైతుల్లో ఆందోళన
- మూడు జిల్లాలో రెండు లక్షల ఎకరాల పంటపై ప్రభావం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పంటల సాగుకు ప్రకృతి సహకరించడంలేదు. అతి వృష్టి.. అనావృష్టితో ఇప్పటికే మిరప పంటపై తీవ్ర ప్రభావం చూపించగా ప్రస్తుతం తెగుళ్ల దాడితో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒకటి రెండు కాదు ఏకంగా నాలుగైదు రకాల తెగుళ్ల సోకడంతో రైతులు విలవిలాడుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షా భావంతో నీటి తడి ఖర్చు చాలదనట్లుగా తెగుళ్ల ఆ శించాయి. దీంతో పంటను కాపాడు కునేందుకు ఖరీదైన మందులను పిచికారి చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెగుళ్ల కారణంగా పెట్టుబడులూ తిరిగిరావన్న ఆందోళన రైతుల్లో నెల కొంది. నల్ల తామర, కొమ్మ ఎండు, నల్ల, తెల్ల, పచ్చ నల్లి, ఆకు ముడత, కాయకుళ్ల, వేరు కుళ్ల తెగుళ్ల సో కాయి. చలికాలం ఆరంభం నుంచి తెగుళ్ల ఉధృతి పెరిగింది. తెగుళ్ల వల్ల పూతతో పాటు కాయలు రాలిపోతున్నాయి. మొక్కలు ఎండిపోతున్నాయి.

నాడు ఆసక్తి.. నేడు నిరాశ

మిరపకు మంచి ధర ఉండటంతో పంట సాగుపై రైతులు ఆసక్తి చూపారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 1,89,770 ఎకరాల్లో మిరప సాగైంది. పల్నాడు జిల్లాలో అత్యధికంగా రైతులు ఈ ఏడాది మిర్చి సాగు చేపట్టారు. తేజ, బాడిగ, వండర్‌హాట్, చపాటా వంటి రకాలను ఎక్కువగా సాగు చేశారు. మొక్కలు నాటినప్పటి నుంచి తీవ్ర వర్షాభావం నెలకొంది. నీటిని కొనుగోలు చేసి తడులిచ్చి పంటను కాపాడుకున్నారు. డిసెంబరులో కురిసిన భారీ వర్షాలకు పంట దెబ్బ తిన్నది. మళ్లీ నెలరోజులుగా తీవ్ర వర్షాభావం నెల కొంది. పంటను కాపాడు కునేందుకు రైతులు భగీరథ యత్నం చేస్తున్నారు. ఎకరాకు రూ.10 నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి పంటను కాపాడుకుంటున్న తరుణంలో తెగుళ్ల దాడి చేశాయి. అటు వర్షా భావం, ఇటు తెగుళ్ల నుంచి మిరపను కాపా డుకునేందుకు రైతులు పడుతున్న కష్టాలు చెప్పనల వికావు. పంట పూత, కాపు దశలో తెగుళ్ల బెడద మొద లైంది. చలితో పాటు మంచు ఎక్కువగా కురుస్తుం డటంతో తెగుళ్ల తీవ్రత పెరి గింది. కొన్ని చోట్ల ఆకు ముడత, మచ్చ తెగుళ్ల వల్ల పంటలో ఎదుగుదల లేదు. మొక్కకున్న ఆకులు రాలి పోవడంతో పాటు మొక్కలు ఎండిపోతున్నాయి. కాయలు కుళ్లి ఎండి రాలిపోతు న్నాయి. నల్ల తామరతో పూత రాలిపోతున్నది. వైరస్, నల్ల, పచ్చ, తెల్ల నల్లి సోకడంతో కాయ రాలిపోతున్నది. తెగుళ్లతో దిగుబ డులు భారీగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు లక్షన్నర ఎకరాల్లో పంటపై తెగుళ్ల ప్రభావం ఉంది. ఈ ఏడాది విత్తనాల ధరలు, సాగు వ్యయం కూలీల ఖర్చులు పెరగడం, మరోవైపు తీవ్ర వర్షాభావంతో నీటి ఖర్చు అధిక మైంది. ఇప్పటికి సాగు వ్యయం లక్షన్నర వరకు అ యిందని రైతులు చెబుతున్నారు. తెగుళ్ల, వర్షాభా వం, అధికవర్షాలకు పంట దెబ్బతినడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అకుమడత తెగులు సోకిన మొక్క తెగులు సోకి కుళ్లి పోతున్న కాయ

మిరపసాగు జిల్లాల వారీగా..	
జిల్లా	సాగు ఎకరాల్లో
పల్నాడు	1,25,881
బాపట్ల	25,337
గుంటూరు	38,550

పట్టించుకోని వ్యవసాయశాఖ

తెగుళ్ల నివారణకు నిర్దిష్ట పురుగు మందులు లేకపోవడంతో ఇతర పంటలకు వాడే వాటినే మి రపకు వాడుతున్నారు. పంట యాజమాన్య పద్ధతు లు, పురుగు మందులు వినియోగంపై రైతులకు అధికా రులు సూచించక పోవడంతో ప్రైవేట్ కంపె నీలు లాభాల కోసం అనేక రకాల పురుగు మం దులను సిఫార్సు చేస్తున్నాయి. పంట వేసిన మొ దట్లో ఆకు ముడత వైరస్ వాహకంగా ఉండే తెల్లదోమ, ఆ తదుపరి నల్ల తామర, వైరస్ వల్ల దిగుబడి గణ నీయంగా తగ్గుతోందని రైతులు ఆందోళ న చెందు తున్నారు. తెగుళ్ల నివారణకు ఎన్ని మం దులు వాడినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. వర్షాభావం నుంచి కాపాడుకున్న పంటను తెగుళ్ల మింగేస్తుం డటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతు న్నారు. వాతావరణంలో మార్పులు వస్తే తెగుళ్ల ప్ర భావం తగ్గే అవకాశం ఉందని ఉద్యానశాఖ అధి కారులు చెబుతున్నారు.



పొలంలో ఏర్పాటు చేసిన బంక అట్టకు నల్లి పురుగులు



బల్లికురవ మండల వైసీపీ నాయకులతో మంగళవారం సమావేశమైన కృష్ణచైతన్య

బస్సుయాత్రకు.. భయమా?

నేటి సామాజిక యాత్ర వాయిదా

- అద్దంకిలో కొనసాగుతున్న పాలకపార్టీ సిగపట్లు
- గ్రూపుల నేపథ్యంలో స్పందన ఉండదనే కారణమా
- మండలాల వారీ సమావేశాల్లో బిజీగా మాజీ ఇన్‌చార్జి చైతన్య

బాపట్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పాలకపార్టీలో గ్రూపుల సెగ సామాజిక సాధికార బస్సుయాత్రపై పడింది. అద్దంకి నియోకవర్గంలో గురువారం బస్సుయాత్ర జరగనుందని వైసీపీ నేతలు నాలుగు రోజుల క్రితమే ప్రకటించి ఏర్పాట్లు చేశారు. అయితే యాత్ర వాయిదా పడిందని మంగళవారం ప్రకటించారు. పార్టీ చెబుతున్న కారణాలు ఏమైనప్పటికీ అద్దంకి వైసీపీలో రోజురోజుకు ముదురుతున్న గ్రూపుల వైషమ్యాలే కారణమని తెలుస్తోంది. పార్టీ రెండుగా చీలిపోయి కకావికలమైన ప్రస్తుత స్థితిలో బస్సుయాత్ర పెడితే అది విజయవంతం కాకపోగా చైతన్య వర్గం రచ్చచేసే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలోనే తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు సమాచారం. అద్దంకిలో హనిమిరెడ్డిని ఇన్‌చార్జిని నియమించడంపై వైసీపీ అధిష్ఠానం పునరాలోచిస్తోందని అందుకే గురువారం జరగాల్సిన యాత్రను రద్దు చేసినట్లు చైతన్య అనుచరులు అంటున్నారు. పార్టీ పెద్దల రాకకోసం తేదీలు కుదరకనే యాత్ర వాయిదా పడిందని హనిమిరెడ్డి వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. అద్దంకిలో పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన ఉంది. మాజీ ఇన్‌చార్జి చైతన్యతో సంబంధం లేకుండా తాజా ఇన్‌చార్జిగా హనిమిరెడ్డి నియోజకవర్గంలో సమావేశాలతో పాటు, అసంతృప్త నేతలను పిలిచి మాట్లాడుతున్నారు. మరో వైపు చైతన్య మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ తన వర్గం ద్వితీయ శ్రేణి నేతలకు సీటు తనదేనని చెబుతున్నారు. పైగా ఈ నెల 21 వరకు ఓపిక పట్టాలని ఆ తర్వాత తనకు అనుకూలంగా నిర్ణయం వచ్చే అవకాశాలు ఉన్నాయని ధీమాగా చెబుతున్నారు.

బాలినేని, సుబ్బారెడ్డిల మద్దతుతో

సీఎం దగ్గరి బంధువు వైవీ సుబ్బారెడ్డి ఆశీస్సులతోనే హనిమిరెడ్డి అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జిగా వచ్చిన సంగతి తెలిసిందే. ఆ నియామకాన్ని వ్యతిరేకిస్తూ చైతన్యకు మద్దతుగా మాజీ మంత్రి బాలినేని పార్టీ పెద్దల దగ్గర తన గళం విప్పారనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో బాలినేని సీట్ల తకరారులో అద్దంకి కూడా ఉందనే ప్రచారం జరుగుతోంది. మరో వైపు చైతన్యను పర్చూరుకు పంపే ఆలోచనలో వైసీపీ అధిష్ఠానం ఉన్నట్లు, అందుకు సంబంధించి అద్దంకి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య ముందు ప్రతిపాదన పెట్టగా అందుకు ఆయన నిరాకరించినట్లు ప్రచారం జరుగుతోంది. హనిమిరెడ్డికి పూర్తి స్థాయిలో వైసీపీ శ్రేణుల నుంచి మద్దతు దొరకనందువల్ల ఈ సమయంలో బస్సుయాత్ర పెడితే అది విఫలమయ్యే అవకాశాలే ఎక్కువ ఉన్నాయని ఐప్యాక్ నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. అందుకనే సామాజిక సాధికార బస్సుయాత్రను అర్థంతరంగా రద్దు చేసుకున్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.


తుళ్లూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

మూడు రాజధానులు చట్ట వ్యతిరేకం

● 1485 వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు జనవరి 10: సీఎం జగన్‌రెడ్డి పెట్టిన మూడు రాజధానుల ప్రతిపాదన చట్ట వ్యతిరేకమన్నారు. అందుకే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మూడు రాజధానుల అంశం వద్దు.. అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధాని పేర్కొని, అభివృద్ధి పనులను కొనసాగించమని మాండమస్ తీర్పునిచ్చిందని రాజధాని అమరావతికి 33 వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు రైతుకూలీలు మహిళలు చేస్తున్న ఆందోళన బుధవారం నాటికి 1485వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు ధర్నా శిబిరాల నుంచి పలువురు మాట్లాడుతూ.. పార్లమెంటు చేసిన విభజన చట్టం ప్రకారం ఒన్ క్యాపిటల్ అని ఉందన్నారు. ఆ ఒన్ క్యాపిటల్ అమరావతి ఏర్పడి పోయిందన్నారు. ఏడున్నర ఏళ్ళ నుంచి రాజధాని అమరావతి నుంచే చేసుకొని పాలన సాగుతుందనీ, ఇలాంటప్పుడు మూడు రాజధానులు అన్నవి చట్టవ్యతిరేకమైనవని అన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

విద్యుత్‌విజిలెన్స్ బృందాల తనిఖీలు

● 141 మందికి రూ.7.63 లక్షల అపరాధ రుసుం

గుంటూరు, జనవరి 10: విద్యుత్ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈఈ (డీపీఈ) కే.సూర్యప్రకాష్, ఆపరేషన్ ఈఈ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. 45 మంది అధికారులు 135 మంది సిబ్బంది 45 బృందాలుగా ఏర్పడి ముప్పాళ్ళ, దమ్మాలపాడు, తురకపాలెం, గొల్లపాడు, మాదల, ఇరుకుపాలెంలలో తనిఖీలు నిర్వహించినట్లు డీపీఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2658 సర్వీసులు తనిఖీ చేసి అనుమతి లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 141 మందికి రూ.7.63 లక్షలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం నేరమని, చౌర్యానికి పాల్పడే వారిపై 9440812263, 9440812360కు ఫిర్యాదులు చేయాలని ప్రజలకు సూచించారు.

చేయిచేయి కలుపుదాం.. అభివృద్ధి సాధిద్దాం


దొంతిరెడ్డి మురళీకృష్ణారెడ్డితో నారా లోకేశ్

● టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పిలుపు
● తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న భేటీలు

తాడేపల్లి టౌన్, జనవరి 10 : రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయిచేయి కలిపి ముందుకు సాగుదామని, అభివృద్ధిని సాధిద్దామని టీడీపీ జాతీయ కార్యదర్శి, యువనేత నారా లోకేశ్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా, మంగళగిరి నియోజకవర్గంలోని తటస్థ ప్రముఖులతో లోకేశ్ జరుపుతున్న భేటీలలో భాగంగా బుధవారం తాడేపల్లికి చెందిన ప్రముఖులు దొంతిరెడ్డి మురళీకృష్ణారెడ్డి, కాజ లక్ష్మీప్రసాద్, బుద్దా సోమేశ్వరరావులను లోకేశ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత 4వవార్డులోని మురళీకృష్ణారెడ్డిని కలుసుకుని మాట్లాడారు. అనంతరం తాడేపల్లి మహానాడు కాలనీకి చెందిన ప్రముఖ బీసీ నేత శ్రీప్రతిభ స్కూల్ అధినేత కాజ లక్ష్మీప్రసాద్‌ను ఆయననివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం విలీనం పేరుతో ఎయిడెడ్ పాఠశాలల ఆస్తులను కొల్లగొడుతూ పేద విద్యార్థులకు ద్రోహం చేస్తుందన్నారు. కాగా 23వ వార్డుకు చెందిన బుద్దా సోమేశ్వరరావు (బీసీ ప్రముఖుడు) ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఆరోగ్యసేవలు విస్తరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చి దిద్దడానికి నియోజకవర్గంలోని ప్రముఖులంతా కలిసిరావాలని కోరారు. మరో మూడు నెలల్లో ప్రభుత్వం మారుతుందని, టీడీపీ అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల సహాయంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వల్లభనేని వెంకట్రావు, తమ్మిశెట్టి జానకీదేవి, కాటాబత్తుల నిర్మల, దారా దాసు, అన్నెం కుసుమ, కాజ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.


బుద్దా సోమేశ్వరరావుతో నారా లోకేశ్

మైనార్టీలపై దాడులు పెరిగాయి


షరీఫ్, నరేంద్రలకు మస్తాన్‌వలీ ఫోటోను చూపిస్తున్న కుటుంబసభ్యులు

● శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్
● వైసీపీ నేతల దాడిలో మృతిచెందిన మస్తాన్‌వలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్లతో కలసి పరామర్శ

చేబ్రోలు, జనవరి10: వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలపై దాడులు పెరిగాయని శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ధ్వజమెత్తారు. పొన్నూరు నియోజకవర్గం, చేబ్రోలు మండలం, కొత్తరెడ్డిపాలెం గ్రామంలో ఇటీవల వైసీపీ నేతల దాడిలో మృతి చెందిన షేక్ మస్తాన్‌వలీ కుటుంబాన్ని బుధవారం ఎంఏ షరీఫ్, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌లు కలసి పరామర్శించారు. మస్తాన్‌వలీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలీ కుటుంబ సభ్యులు షరీఫ్ వద్ద కన్నీరుమున్నీరవుతూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. షరీఫ్ వారిని ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందని దుయ్యబట్టారు. కల్లబొల్లి మాటలతో ముస్లిం ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన సీఎం జగన్‌రెడ్డి గతంలో ముస్లింలకు టీడీపీ అందించిన సంక్షేమ పథకాలన్నింటినీ నిలిపివేసిందన్నారు. టీడీపీ హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను గురించి గుర్తు చేసారు. వచ్చే టీడీపీ ప్రభుత్వంలో ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి ముస్లింల అభ్యున్నతికి వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు నారా లోకేశ్ హామీ ఇచ్చారని అన్నారు. రానున్న ఎన్నికలో ప్రతి ముస్లీం టీడీపీకి అండగా నిలవాలని షరీఫ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, ముస్లీంలు పాల్గొన్నారు.

ప్రైవేటు బ్యాంకు సిబ్బంది వేధిపులతో

యువకుడు బలవన్మరణం

దాచేపల్లి, జనవరి 10: ప్రైవేటు బ్యాంకు రికవరీ ఏజెంట్లు వేధింపులు తాళలేక ఓ యువకుడు బలవన్మరణం పొందిన సంఘటన బుధవారం దాచేపల్లి నగర పంచాయతీ నడికూడి గ్రామంలో జరిగింది. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోళ్ల అజయ్‌కుమార్ (31) పిడుగురాళ్లలోని ప్రైవేటు ఆస్పత్రిలో ఉద్యోగిగా పనిచేస్తూ ప్రైవేటు బ్యాంకులో రూ.7 లక్షలకుపైగా రుణంపొందాడు. తీసుకున్న రుణం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నా డిసెంబరులో ఈఎంఐ చెల్లించకపోయాడు. దీంతో బ్యాంక్ రికవరీ సిబ్బంది రోజుకు 40 నుండి 50 సార్లు ఫోన్‌చేసి ఈఎంఐ కట్టాలంటూ తీవ్ర ఒత్తిడి చేశారు. దీంతో మానసిక ఆవేదనకు గురైన అజయ్‌కుమార్ తన నివాస గృహంలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి వివాహం కాలేదు. తండ్రి సాంబశివరావు, తల్లి వున్నారు. ప్రతినెల చెల్లిస్తున్నా, ఒక నెల వాయిదాకే బ్యాంక్ సిబ్బంది అజయ్‌కుమార్‌ను తీవ్రంగా వేధించారని, దీంతో ఏర్పడిన మానసిక ఒత్తిడి వల్లనే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం కుటుంబ సభ్యులు అజయ్‌కుమార్ ఆత్మహత్య విషయాన్ని దాచేపల్లి పోలీసులకు తెలియ జేశారు.

కృష్ణానదిలో పడి యువకుడి మృతి

దాచేపల్లి, జనవరి10: దాచేపల్లిమండలం తంగెడ వద్ద కృష్ణానదిలో చేపలుపడుతూ ప్రమాదవశాత్తు నదిలోపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం తంగెడ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతుల క్రాంతి కుమార్(29) వ్యవసాయకూలీగా, సిమెంట్ ఫ్యాక్టరీలో చిరు ఉద్యోగిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఖాళీ సమయంలో గ్రామానికి సమీపంగా వున్న కృష్ణానదిలో చేపలు పడుతూ షికారు కొడుతుంటాడు. మంగళవారం నదిలోచేపలు పట్టేందుకు వెళ్లిన క్రాంతికుమార్ ప్రమాదవశాత్తు నదిలో పడిపోయాడు. స్థానికుల నుంచి విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆ రాత్రంతా నదిలో వెతుకులాట ప్రారంభించగా బుధవారం మృతదేహం లభ్యమైంది. మృతుడు క్రాంతి కుమార్‌కు భార్య రాజేశ్వరి, ఐదు, రెండేళ్ల వయసు కలిగిన బాలిక, బాలుడు వున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


రైతు సేవా కేంద్రం ఊహాచిత్రం, పూర్వ విద్యార్థి హరిప్రసాద్

పూర్వ విద్యార్థి సంకల్పం..

రైతు సేవాకేంద్రం నిర్మాణం

● విశ్వవిద్యాలయం అనుమతులు జారీ
● ఫిబ్రవరి 11 న నిర్మాణ పనులకు శ్రీకారం

బాపట్ల, జనవరి 10 : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాపట్ల వ్యవసాయ కళాశాలలో రైతు సేవా కేంద్రం ఏర్పాటుచేసి ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరువ చేయాలని కళాశాల పూర్వ విద్యార్థి (1980 బ్యాచ్) సుంకు హరిప్రసాద్ సంకల్పించారు. కేంద్రం నిర్మాణానికి రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఆయన ఆలోచన, ప్రయత్నానికి యూనివర్సిటీ నుంచి తాజాగా అనుమతులు వచ్చాయి. దీంతో ఫిబ్రవరి 11న భూమిపూజ చేసేందుకు ముందుకొచ్చారు. 75 సంవత్సరాల కళాశాల చరిత్రలో ఇంత వరకు వ్యక్తిగతంగా ఇంత భారీ ఆర్థిక సహకారం అందించిన వారులేరు. అనంతపురంజిల్లా తాడిపత్రి రైతు కుటుంబానికి చెందిన హరిప్రసాద్ ఇంటర్ వరకు అక్కడే చదువుకొని 1980లో బాపట్ల వ్యవసాయ కళాశాలలో డిగ్రీ పూర్తిచేశారు. ఆతర్వాత ఎంబీఏ పూర్తిచేసి అనేక కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేసి అపార అనుభవం గడించారు. తర్వాత ఆయనే స్వయంగా 1992లో ఎగుమతులు, దిగుమతులు, పలు ఉత్పత్తి తయారికి సంబంధించిన వ్యాపారం ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి అనేకమందికి మార్గదర్శిగా నిలిచారు. ప్రస్తుతం బెంగుళూరు కేంద్రంగా మేవాగ్రూప్ కంపెనీల ఎండిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 11నే వ్యవసాయ సమాచార కేంద్రం నిర్మాణంతో పాటు, విద్యార్థుల సహకారంతో నిర్మించిన అతిథిగృహాన్ని ప్రారంభించనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వీ.శ్రీనివాసరావు తెలిపారు.

పరిశోధనలు, విస్తరణలు చేపట్టాలి

● ముగిసిన 53వ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం


సమావేశంలో పాల్గొన్న వీసీ, పరిశోధన సంచాలకులు

లాంఫాం(తాడికొండ)జనవరి 10: వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కొత్త పరిశోధనలు, విస్తరణలు చేపట్టాల్సిన అవశ్యకత ఎంతో ఉందని రైతులు, ఎన్‌జీవోలు సూచించారు. ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న 53వ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం బుధవారంతో ముగిసింది. రెండవ రోజు సమావేశంలో బెంగుళూరుకు చెందిన డాక్టర్ పీ.డీ కమల జయంతి సీమియో కెమికల్స్, స్థిరమైన సమగ్ర సస్యరక్షణపై అవగాహన కల్పించారు. ఐఐఆర్ హైదరాబాద్ నుంచి డాక్టర్ ఎం.సోమశేఖర్ 'వ్యవసాయంలో మొక్కల పరాన్నజీవ నెమటోడ్ల సమస్యల నిర్వహణ' అనే అంశంపై మాట్లాడారు. ఐసీఏఆర్, ఎన్ఐఏఎస్ఎం భారమతి డైరక్టర్ డాక్టర్ కే.సమ్మిరెడ్డి 'కార్బన్ క్రెడిట్' అనే అంశంపై అవగాహన కల్పించారు. ముత్యాల సాగు, కుంకుమ పువ్వు సాగుపై రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రధాన శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వ్యవసాయంలో కొత్త అంశాల్ని గుర్తించి వాటిపై ఈ సంవత్సరంలో పరిశోధనలు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీ దేవి, స్పెషల్ ఆఫీసర్, మాజీ వీసీ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి, పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్ .ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఏ.సుబ్బారామిరెడ్డి, పాలక మండలిసభ్యులు డాక్టర్ పీవీ సత్యగోపాల్, శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ పీ.రాఘవరెడ్డి, డాక్టర్ శ్రీరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో

యువకుడి మృతి

కారంపూడి, జనవరి 10: విద్యుత్ షాక్‌తో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పేటసన్నిగండ్ల తండాలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన శ్రీనునాయక్ (26) పొలంలోని మోటారుకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పక్కనేవున్న స్తంభాన్ని ఎక్కి ఫీజ్ వేసేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తూ మెయిన్ వైర్ తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై స్తంభంపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామాంజినేయులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు కాకాణి గోవర్ధనరెడ్డి, అంబటి రాంబాబు, ఇజ్రాయెలు రాయబారి నవోర్ గీలోన్, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు, కలెక్టర్ శివశంకర్

ఇండో-ఇజ్రాయెల్ ప్రాజెక్టు శంకుస్థాపన

● రూ.10 కోట్ల వ్యయంతో 25.57 ఎకరాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మాణం
● హాజరైన మంత్రులు కాకాణి, అంబటి, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ఇజ్రాయెలు రాయబారి నవోర్ గీలోన్

నకరికల్లు, జనవరి 10 : ఇండో ఇజ్రాయెలు వ్యవసాయ ఆధారిత ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి అందుబాటులోకివస్తే రైతులకు ఎంతో ఉపయోగకరమని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో ఇండో ఇజ్రాయేలు సమర్థత కేంద్రంకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత ఉద్యానశాఖ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలతో పాటు సమర్థత కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల ద్వారా రైతులకు శాస్త్రసాంకేతిక ఆధునిక విధానాలను అందుబాటులోకి తేవడంతో పాటు, శిక్షణ కూడా ఇస్తామన్నారు. మంత్రి అంబటి మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఈ కేంద్రం రాష్ట్రంలో రెండవది కావటం, పల్నాడు ప్రాంతంలో ఏర్పాటు చేయటం రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఇజ్రాయెలు రాయబారి నవోర్ గీలోన్ మాట్లాడుతూ భారత్, ఇజ్రాయేలు సత్సంబాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఇండో ఇజ్రాయెలు ప్రాజెక్టులు వ్యవసాయంలో రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపకరిస్తాయన్నారు. తక్కువ నీటి లభ్యత ఉన్నప్పటికీ ఉన్న వసతులతోనే సాంకేతికతను ఉపయోగించుకొని అధిక దిగుబడులు సాధించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్ లోతేటి, జేసీ ఏ శ్యామ్‌ప్రసాదు, అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, ఎస్.శ్రీధర్, బెన్ని, సాయి మాల కొండారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇజ్రాయిల్ రాయబారి నవోర్ గీలోన్

భారత్ -ఇజ్రాయిల్ సంబంధాలు మరింత బలోపేతం

●ఇజ్రాయిల్ రాయబారి నవోర్ గీలోన్

గుంటూరు(విద్య),జనవరి 10: భారత్-ఇజ్రాయిల్ దేశాలమధ్య వ్యవసాయ రంగం విభాగంలో టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి నవోర్‌గిలోన్ అన్నారు. చేబ్రోలుమండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని ఆయన బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్‌తో పాటు దౌత్యపరమైన అంశాల గురించి విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్‌తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ రాయబారి నవోర్ గీలోన్‌తో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగ భూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే కాలంలో ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సరికొత్త టెక్నాలజీ, ఇండస్ట్రీ, అకడ మియా ప్రోగ్రామ్స్ రూపొందిచడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.65 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	90, 99, 108
చికెన్ విత్ స్కిన్	174.00
చికెన్ స్కిన్ లెస్	184.00

70,571 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 72,053 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 70,571 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా యార్డు ఆవరణలో 41,837 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	9000	20000	334	13500	19000
నెంబరు. 5	9000	17500	నెంబరు. 5	–	–
273	10000	16000	273	–	–
341	9000	20000	341	10500	17800
4884	11500	15500	4884	–	–
సూపర్ 10	--	–	సూపర్ 10	–	–
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	22700	తేజ	11000	21000
బ్యాడిగి	8500	23000	బ్యాడిగి	11000	13500
దేవనూరు డీలక్స్	9500	21000	దేవనూరు డీలక్స్	–	–
తెల్లకాయలు	5000	13000	తెల్లకాయలు	5000	12000



చీర, సంచి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాన్ని పంచుతున్న టీడీపీ నాయకులు

ఇంటింటికి టీడీపీని చేరువ చేయటమే లక్ష్యం

పిట్టలవానిపాలెం, జనవరి 10 : నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశంపార్టీని చేరువచేయటమే లక్ష్యంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ పిలుపుమేరకు ప్రతిష్ఠాత్మకంగా ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలపరిధిలోని ఖాజీపాలెం, అలకాపురం, జీఎన్ పాలెం, గ్రామపంచాయతీలలో బుధవారం తెలుగుదేశంపార్టీ, జనసేన నాయకులతో కలిసి వెళ్లి పార్టీల విధివిధానాలను మహిళల కు వివరించారు. తెలుగుమహిళ మండల అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, మండల అధ్యక్షుడు అఫ్జల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటికెళ్ళి మహిళలకు చీరె, నిత్యావసరాల సరుకులు తెచ్చుకునే సంచి భవిష్యత్తుకు గ్యారెంటి గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాజీపాలెం మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవి కృష్ణమూర్తిరాజు, కొత్తిపల్లి పృథ్వీరాజు, దండు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, జనవరి 10 : జిల్లాలో ఓటర్ల జాబితాలో నమోదు కోసం వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం రాజకీయపార్టీల నాయకులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పుల కోసం 1,84,291 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిలో 1,55,424 అర్జీలు పరిష్కరించామన్నారు. జిల్లాలో 28,501 అర్జీలు తిరస్కరించారన్నారు. ఇంకా 366 అర్జీలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఈనెల 22వ తేదీన ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించటానికి చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, బీజేపీ, బీఎస్‌పీ, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, టీడీపీ, వైసీపీ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలతో సమగ్రశిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

బాపట్ల, జనవరి 10: సమగ్రశిక్ష ఉద్యోగులు 22రోజులుగా చేస్తున్న సమ్మె లో భాగంగా బుధవారం చెట్ల కొమ్మలు కట్టుకొని గడ్డి, ఆకులు తింటూ వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోగా షోకాజ్ నోటీలు టెర్మినేషన్ ఆర్డర్స్‌తో బెదిరింపు చర్యలు చేయటం సమంజసం కాదన్నారు. ఇలాంటి బెదిరింపు చర్యలు వెనక్కి తీసుకోకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాదయాత్ర సమయంలో సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమస్యలు పరిష్కరించి అందరికీ ఉద్యోగభద్రత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ నిర్మాణంలో సగభాగమైన తాము తగిన న్యాయం చేస్తామని చెప్పారు. అప్పటి వరకు ఐకమత్యంతో పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సీఆర్పీల రాష్ట్రాధ్యక్షుడు గిరి శ్రీనువాస్, సాయికుమార్, అశోక్, రమేష్, రాజేష్, రత్నకుమారి, సుధారాణి, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చెట్ల కొమ్మలు కట్టుకొని వినూత్నంగా నిరసన తెలియజేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

పెన్షన్‌దారులకు దుప్పట్లు పంపిణీ

పిట్టలవానిపాలెం జనవరి 10: మండలపరిధిలోని కోమలి గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే కోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొని దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని పెన్షన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరికి కోన చేతులమీద గ్రామసర్పంచ్ శ్యామలా నాగిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నం గుపాలెం ఎంపీటీసీ సభ్యులు చెన్నుబోయన గంగయ్య, కార్యదర్శి శ్రీనివాసరావు, వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏట్ర అశ్విని శ్రీనివాసరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, ఖాజీపాలెం సొసైటీ అధ్యక్షులు కూసంపూడి దేవేంద్రరాజు, ఉప ఎంపీపీ-2 చేబ్రోలు కృపానందం సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయప్రతిష్ఠ మహోత్సవాలకు ఆహ్వానం

పిట్టలవానిపాలెం, జనవరి 10: మండలపరిధిలోని అల్లూరు గ్రామపంచాయతీలోని నత్తలవారిపాలెం గ్రామంలో ఈనెల 26న జరగబోవు ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలకు బాపట్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు గాదె మధుసూదనరెడ్డిని కలిసి సంఘపెద్దలు, గ్రామస్థులు బుధవారం ఆహ్వాన పత్రికను అందజేసి ఆయనను ఈ కార్యక్రమాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోవతోటి విజయ, గ్రామపెద్దలు తదితర లు పాల్గొన్నారు.

జీవో రద్దు కోరుతూ న్యాయవాదుల రిలే దీక్షలు

బాపట్ల, జనవరి 10: రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన భూమిహక్కుల యాజమాన్య చట్టం జీవో నెంబరు 512ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రిలేదీక్షలు ప్రారంభమయ్యాయి. బాపట్ల పాతబస్టాండ్ వద్ద ప్రారంభమైన దీక్షల్లో సీనియర్ న్యాయవాదులు పులిపాక రఘురాం, జడ్ బాషా, డి.ఫిలిఫ్, బెజ్జం వెంకటేశ్వర్లు, నల్లమోతు సుబ్బారావు, గోపీకృష్ణ, బండి రామ్మూర్తినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఈ చట్టం లోపభూయిష్ఠంగా ఉందన్నారు. ఈ చట్టం ద్వారా పేదలు తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన నిబంధనల్లో ఎటువంటి అర్హతలు కలిగిన వ్యక్తిని నియమిస్తారో టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా నియమిస్తారో కూడా జీవోలో వివరించలేదన్నారు. అదేవిధంగా ఒక ఆస్తి కలిగిన వ్యక్తి మరణిస్తే ఆ ఆస్తికి వారసులను కూడా ప్రభుత్వం వారే నిర్ధారిస్తారనటం శోచనీయమన్నారు. ఈ చట్టం సామాన్య ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసే చట్టంగా ఉందని దీనిని ప్రభుత్వం రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొని ప్రజలను తమ వంతు చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు.



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

మండలంలో 3,300 విద్యుత్ సర్వీస్‌ల తనిఖీలు

● ఈఈ ఆంజనేయులు

కర్లపాలెం, జనవరి 10: మండలంలో 3,300 విద్యుత్ సర్వీస్‌లను తనిఖీ లు నిర్వహించి 97 సర్వీస్‌లపై కేసు నమోదు చేసి 4లక్షల 54 వేలు అప రాధ రుసుం విధించామని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గువ్వల ఆంజనేయులు తెలిపారు. మండలంలోని డివిజన్ పరిధిలో విద్యుత్‌శాఖ సిబ్బంది మండలంలోని సర్వీస్‌లన్నిటిని ఆకస్మికంగా తనిఖీ చేశారన్నారు. మీటర్లు లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడటం, పీవోఈ, మాల్‌ప్రాక్టీస్, అదనపులోడ్ వాడుకున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.హరిప్రసాద్, చెరుకుపల్లి, పొన్నూరు ఏడీఈలు, ఏఈలు పెరుగు శ్రీనివాసరావు, మల్లికుమార్, యల్లావు ల కోటేశ్వరరావు, డివిజన్‌లోని ఏఈఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నోటీసులు

● 30వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



అంగన్‌వాడీ కేంద్రాలకు నోటీసులు అందజేస్తున్న సిబ్బంది

బాపట్ల, జనవరి 10 : నెలరోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మెను అణగదొక్కే ప్రయ త్నంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమశాఖ, కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నోటీసులు జారీ చేశారు. అందుబాటులో ఉన్న కార్యకర్తలు, ఆయాలకు నోటీసులు ఇవ్వటంతోపాటు అందుబాటులో లేని కేంద్రాల వద్ద నోటీసులు అందించారు. అదేవిధంగా వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఇళ్ళ వద్ద కూడా నోటీసులు అంటించారు. రిజిస్ట్రేషన్ పోస్ట్ చేశారు. ఈ విధంగా అంగన్‌వాడీ కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు అంతా కలిసి నోటీసులు జారీ చేయటంలో నిమగ్నమయ్యారు. నోటీసులు తీసుకోవటానికి ఇష్టపడని ఎక్కు వ మంది అందుబాటులో లేకుండా ఆందోళన కార్యక్రమం వద్దే ఉండి పోయారు. ఇళ్ల దగ్గర ఉన్న కొందరు తెలియక నోటీసులు తీసుకున్నామని చెబుతున్నారు. ఈనెల 9వ తేదీతో ఉన్న నోటీసులో విధులకు గైర్హాజరవుతున్న మీరు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించకుండా ఉన్నందు న మిమ్ములను ఉద్యోగం నుంచి ఎందుకు తొలిగించవలదో ఈ నోటీసు అందిన 10 రోజులలోపు సంజాయిషి సమర్పించగలరు. లేనియెడల ఈ కాలవ్యవధి ముగిసిన తర్వాత మీమీద తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును అని నోటీసులో పేర్కొన్నారు.

● వేమూరు, జనవరి 10 : అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన నిరవధిక సమ్మె బుధవారం 30వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ మొండివైఖరి నిరసిస్తూ వేమూరులో అంగన్‌వాడీలు పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ నాయకులు అగస్టీన్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ ల పట్ల మొండి వైఖరి అవలంభించడం సమంజసం కాదన్నారు. కార్య క్రమంలో సంఘ నాయకులు పద్మావతి, అన్నపూర్ణ, అమల, బుల్లెమ్మా యి, శాంతికుమారి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు, జనవరి 10: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరవధిక సమ్మె బుధవారం 30వ రోజుకు చేరింది. దీక్షా శిబిరంలో 30నమూనా ఆకారంలో కూర్చుని అంగన్‌వాడీలు నిరసనను తెలియజేశారు. జీవో ప్రకారం వేతనం ఇచ్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని అవసరమైతే కోర్టుకైనా వెళతామే తప్ప విధులకు హాజరుకాబోమని అంగన్‌వాడీలు ముక్తకంఠంతో నినదించారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు డి.రమాదేవి, సూర్యలక్ష్మి, గృహలక్ష్మి, వర్కర్లు, హెల్పర్లు వాణి, రత్నకుమారి, చెల్లమ్మ, మమత, రజిత తదితరులు పాల్గొన్నారు.

● కొల్లూరు, జనవరి 10 : మండల వనరుల కేంద్రం సమీపంలో ఏర్పా టు చేసిన దీక్షా శిబిరంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెను కొనసాగించి ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ నినాదాలు చేశారు. గ్రామ పురవీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో సీఐటీయూ నాయకులు బి.సుబ్బారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులు ఇస్తూ బెదిరించటం హేయం

రేపల్లె, జనవరి 10: ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇస్తూ బెదిరించటం హేయమైన చర్య అని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ రేపల్లె ప్రాజెక్టు కార్యదర్శి కె.వాణిలు అన్నారు. బుధవారం రేపల్లె ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తలలపై కుర్చీలు పెట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ అధ్యక్షులు మణిలాల్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వై మేరీమణి, నిర్మలా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



వేమూరులో అంగన్‌వాడీల నిరసన ర్యాలీ



రేపల్లెలో తలలపై కుర్చీలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఘనంగా ఎమ్మెల్యే అనగాని జన్మదిన వేడుకలు

● వేలాదిగా తరలి వచ్చిన టీడీపీ శ్రేణులు
● నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



భారీకేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తదితరులు

రేపల్లె, జనవరి 10: తీర ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉప్పుడిరోడ్‌లోని టీడీపీ కార్యాలయంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తల మధ్య భారీ కేక్‌కట్ చేశారు. పలువురు టీడీపీ నాయకులు గజమాలలు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రేపల్లె రూరల్, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి మండలాల నుంచి టీడీపీ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో డిజేలు, బైక్‌ల ర్యాలీ ద్వారా టీడీపీ కార్యాలయానికి చేరుకుని ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని గ్రామాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని గతం కంటే గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆదరణ, అభిమానం, ప్రేమ చూపెడుతున్న ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడే పరిస్థితి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపుతున్నామంటూ ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాల వారు బతికే పరిస్థితిలేదని రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

ఎమ్మెల్యే అనగానికి పలువురి అభినందనలు

నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే అనగానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ, అవనిగడ్డ టీడీపీ నాయకులు మండలి రాజాబాబు, సలగల రాజశేఖర్, టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, నర్రా సుబ్బయ్య, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, కొలసాని రాము, పూషడపు కుమారస్వామి, కొపనాతి రాజశేఖర్, గూడపాటి శ్రీనివాసరావు, మేకా శివరామకృష్ణ, విచారపు వీరయ్య, చింతల సుబ్బారావు, మల్లాది రామకృష్ణ, ఓగిబోయిన వెంకట్‌యాదవ్, గోగినేని పట్టాభిరామారావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, మద్రాసు సాంబశివరావు, డొక్కుబుజ్జి, పంతాని సాయికుమార్, దేవగిరి రవి, కేసన వాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● టీడీపీ నాయకులు తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీట్లు, క్యాలెండర్లు, గిఫ్టులను ఎమ్మెల్యే సోదరుడు శివప్రసాద్ పంపిణీ చేశారు.

నిజాంపట్నం నుంచి భారీసంఖ్యలో

నిజాంపట్నం మండలం నుంచి జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో 200బైక్‌లు, కార్లతో ర్యాలీగా రేపల్లె తరలివెళ్లారు. అనగాని సత్యప్రసాద్‌కు గజమాల వేసి కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్‌యాదవ్, బొమ్మిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, జనవరి 10: ఎమ్మెల్యే అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు మండలం నుంచి టీడీపీ నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. పార్టీ కార్యాలయంలో కేక్‌ను పార్టీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పాల సాంబశివరావు, టీడీపీ నాయకులు పూషడపు కుమారస్వామి, రాధాకృష్ణమూర్తి, తాతాజీ, తిరుపతిరావు, తదితరులు ద్విచక్రవాహనాలతో రేపల్లెకు ర్యాలీగా తరలివెళ్లారు.



అనగానికి జీడిపప్పు దండ, వెండి కిరీటంతో సత్కరించిన జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య



బొకే ఇచ్చి అభినందనలు తెలుపుతున్న కొలసాని రాము



పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, రాజశేఖర్

ఆడుదాం ఆంధ్ర.. మనందరి ఆట : ఎమ్మెల్యే కోన

పిట్టలవానిపాలెం, జనవరి 10: ఆడుదాం ఆంధ్ర మనందరి ఆట అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీలోని మంతెన సుబ్బరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలను ఎమ్మెల్యే కోన రఘుపతి బుధవారం మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ముందుగా కేవీఆర్‌కేవీఆర్ అండ్ డిగ్రీ కళాశాల, ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించి క్రీడాజెండాలను ఎగురవేశారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ డబుల్స్ క్రీడాప్రాంగణాన్ని పరిశీలించి క్రీడాకారులను కోన రఘుపతి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపాలెం పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, భవనవారిపాలెం ఇన్‌చార్జి కార్యదర్శి కె.వసుంధరలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల భూపతిరావు, పీడీ కరీముల్లా, ఎంపీటీసీ, సర్పంచులు పాల్గొన్నారు.

● మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ షేక్ బాజి, రాష్ట్ర రహదార్లు డైరెక్టర్ షేక్ అహ్మద్‌హుస్సేన్, చందోలు సర్పంచ్ గౌరిదేవి విజయకుమారి, చందోలు-1, 2 ఎంపీటీసీలు, పాఠశాల హెచ్ఎం మురళీధరరవు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

● బాపట్ల, జనవరి 10 : బాపట్ల పట్టణ, మండల స్థాయిలో బుధవారం ఆడుదాం ఆంధ్ర పోటీలు పోటాపోటీగా జరిగాయి. మున్సిపల్ హైస్కూల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ చినపోతుల హరిబాబు ప్రారంభించారు. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, కొండుబొట్లపాలెం హైస్కూల్లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. బాపట్ల క్రీడావికాస కేంద్రంలో షటిల్ పోటీలు నిర్వహిం చారు. ఆయా పోటీలకు సచి వాలయ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొని మండలస్థాయి పోటీలో తలపడ్డారు.

● భట్టిప్రోలు, జనవరి 10 : ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి క్రీడల పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని సూరేపల్లి వీపీఅండ్‌జీఎస్ఎం హైస్కూల్లో వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడాపోటీలను ఎంపీపీ డి.లలితకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు ఉదయభాస్కరిలు ప్రారంభించారు. మండలంలోని ఐలవరం హైస్కూల్లో బ్యాడ్మింటన్, స్థానిక టీఎంరావ్ హైస్కూల్లో కబడ్డీ పోటీలు, పెసర్లంక జిల్లాపరిషత్ హైస్కూల్లో ఖోఖో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి.చంద్రశేఖర్, సర్పంచు లు, హెచ్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కోన రఘుపతి, అధికారులు, వైసీపీ నాయకులు

● కొల్లూరు, జనవరి 10 : ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి ఆటల పోటీలను తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు ప్రారంభించారు. బుధవారం కొల్లూరు జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలకు ఆయన హాజరై బాడ్మింటన్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు, క్రీడా పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

వివేకానంద పురస్కారానికి ఎంపికైన సీతాపతి

భట్టిప్రోలు, జనవరి 10: వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ అందించే వివేకానంద పురస్కారం 2024 అవార్డుకు యల్లాప్రగడ సీతాపతిని ఎంపిక చేసినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి జంజనం జ్యోతిలక్ష్మి తెలియజేశారు. ప్రతి సంవత్సరం వివేకానంద జయంతి రోజు అం దించే అవార్డుకు నగరం గ్రామానికి చెందిన సీతాపతి ఎంపికయ్యారన్నారు. సీతాపతి ప్రధానోపాధ్యాయులుగా ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే కాక తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. జనవరి 12న ఐలవరంలో జరిగే జయంతి ఉత్సవాల్లో సీతాపతికి పురస్కారాన్ని అందజేస్తామని ఆమె చెప్పారు.

అంబేద్కర్ విగ్రహ ప్రారంభానికి సంఘీభావం

కొల్లూరు, జనవరి 10: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నడిబొడ్డున నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ప్రారంభానికి పంచాయతీ, సచివాలయ సిబ్బంది సంఘీభావం తెలిపారు. బుధవారం కొల్లూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో కార్యదర్శి బి.మల్లికార్జున మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ప్రారంభాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఇందుకు సంబంధించి ప్రతి గ్రామ సచివాలయ, పంచాయతీలలో సభలు ఏర్పాటు చేసి సంఘీభావం తెలపడంతో పాటు బ్యానర్లు, సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. వైస్ సర్పంచ్ ధూళిపూడి కృష్ణ, వైసీపీ నాయకులు కమ్మెల సాంబశివరావు, నర్రా వెంకటకృష్ణారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వెంకటసుబ్బమ్మ మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న ఆనందబాబు

చుండూరు, జనవరి 10 : ఆమెకు టీడీపీ అంటే అత్యంత అభిమానం. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగిందని, వీరి కుటుంబం పార్టీకి అందించిన సేవలు మరువరానివని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. బుధవారం పెదగాదెలవర్రులో మృతి చెందిన మామిళ్ళపల్లి వెంకటసుబ్బమ్మ (80) మృతదేహం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ నాయకులు, టీడీపీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, కంఠంనేని రాహుల్ తదితరులున్నారు.

చినపరిమిలో ప్రారంభమైన భూముల రీ సర్వే

చుండూరు, జనవరి 10: వివిధ భూసమస్యల పరిష్కారానికి భూముల రీ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తహసీల్దార్ బి.కనకదుర్గ తెలిపారు. బుధవారం చినపరిమిలో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ వారి కాలంలో భూముల రీ సర్వే జరిగిందని, తిరిగి ఇప్పటి వరకు రీ సర్వే జరగకపోవడం వల్ల అనేక భూ వివాదాలు, సమస్యలు తలెత్తుతున్నాయని వీటిని శాశ్వతంగా పరిష్కారం కోసం జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం ద్వారా భూముల రీ సర్వే కొనసాగుతుందని తెలిపారు. గ్రామస్థులు ఈ సర్వేకి సహకరించాలని ఆమె కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

అమృతలూరు, జనవరి 10: ఇటీవల ఆయా గ్రామాల్లో జరిగిన అగ్ని ప్రమాదాల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలకు దాతలు చేయూత నిచ్చారు. అమృతలూరులో జరిగిన కార్యక్రమంలో అమృతలూరు, మోపర్రు, యడవూరు, ప్యాపర్రు గ్రామాలకు చెందిన బాధి తులకు బోడపాడు గ్రామానికి చెందిన దావులూరి కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వంట సామగ్రి, దుస్తులు, నిత్యావసరాలను అందజేశారు. కార్యక్రమంలో మైనేని రత్నప్రసాద్, క్రొత్తపల్లి భాస్కరరావు, కొరటాలలీల సత్యసాయి, ఆరెమండ లక్ష్మీనారాయణ, దున్నా నారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె, జనవరి 10 : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేస్తున్న అర్ధనగ్న ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నిరసనలు తెలుపుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఏమాత్రం కార్మికుల సమస్యలను వినుటకు కూడా ప్రభుత్వం ఇష్టపడటం లేదని, వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి 5కోట్ల ప్రజలను కాపాడగలిగే వారు ఒక మున్సిపల్ కార్మికులేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పడమట అనురాధ, మార్తామ్, గంగమ్మ, కుసుమ, లక్ష్మీ, శంకర, పోతురాజు. శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ పీడీకి సెర్ఫ్ సిబ్బంది సమ్మె నోటీసు



డీఆర్‌డీఏ పీడీ కృష్ణకు సమ్మె నోటీసు అందజేస్తున్న సెర్ప్ సిబ్బంది

బాపట్ల, జనవరి 10: సమస్యల పరిష్కారం కోరుతూ సెర్ప్ సిబ్బంది సమ్మె చేస్తున్నట్లు బుధవారం డీఆర్‌డీఏ పీడీ సీహెచ్ కృష్ణకు నోటీసు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు గడిచిన 23 సంవత్సరాలుగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని మూడేళ్లుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా అపరిష్కృతంగానే ఉన్నాయని సెర్ప్ అధికారులు పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సర్వీస్ క్రమబద్ధీకరణకు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారి ద్వారా సెర్ప్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ పరిధిలోని శాంక్షన్ పోస్టులుగా ఇచ్చిన ఆదేశాల సర్క్యులర్ మెమో నెంబరుకు తగిన జీవో ఇవ్వాలన్నారు. కారు ణ్య నియమాకాలతో కుటుంబాలకు న్యాయం చేయాలని, ఉద్యోగ విరమణ 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. 22వ తేదీలోగా సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సెర్ప్ ఉద్యో గులు పి.షాలెంరాజు, పి.ప్రమీలా, రాంబాబు, చిన్నయ్య, సురేష్, రాధాకృష్ణ, ఎండీ దాసు తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కొల్లూరు, జనవరి 10: పశువులకు వ్యాపించే గాలికుంటు వ్యాధి నిరోధానికి టీకాలు వేస్తున్నట్లు కొల్లూరు పశు వైద్య శాఖాధికారి బట్టు యశ్వంత్ తెలిపారు. బుధవారం స్థానిక పశు వైద్యశాలలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని పెసర్లంక, కొల్లూరు గ్రామాల్లోని పశువులకు రెం డు రోజులుగా టీకాలు వేస్తున్నామని ఇప్పటి వరకు 200 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో గాజుల్లంకలో టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని ఆయన సూచించారు.

మిల్లులు రన్నింగ్లో లేకపోయినా అధికంగా బిల్లులు

● అధికారుల ముందు గోడు వెళ్ళబుచ్చుకున్న మిల్లర్స్

వేమూరు, జనవరి 10 : రైస్ మిల్లులు రన్నింగ్‌లో లేకపోయినా అధికంగా బిల్లులు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మీటర్ల వల్ల లక్షల్లో బిల్లులు వస్తున్నాయని ఈ పరిస్థితుల్లో తాము మిల్లులను నడపడం కష్టతరమవుతోందని తక్షణ పరిష్కారం చూపాలని వేమూరు ప్రాంతీయ రైస్ మిల్లుల యజమానులు అధికారుల ముందు తమ గోడు వెళ్ళబుచుకున్నారు. బుధవారం స్థానిక సబ్ స్టేషన్ కార్యాలయంలో అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఈ గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బొలిశెట్టి ప్రభాకరరావు తాడికొండ ప్రసాదులు మాట్లాడుతూ గత నాలుగు ఐదు సంవత్సరాల నాటి ట్రూ అప్ చార్జీలను బనాయించడం వల్ల ప్రతి నెల రూ.11 వేల నుంచి రూ.15 వేల దాకా బిల్లులపై అధిక భారం పడుతోందని విన్నవించుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలని మీటర్లను కూడా మార్పు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో పొందుపరిచిన విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏఈ గోపి అన్నారు. వరహాపురం, బూతుమల్లి, బలిజేపల్లి, బేతాళపురం గ్రామాలకు చెందిన వినియోగదారులు తమకు 11కేవీ లైన్స్ ఏజీఎల్ ఫీడర్స్‌ను విడదీయాలని కోరారు. ఇందు కోసంగా సర్వే పనులు పూర్తి చేశామని, 11కేవీ లైన్స్ మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఏఈ సమాధానమిచ్చారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పలు గ్రామాల విద్యుత్ వినియోగదారులు రైతులు పాల్గొన్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

బాపట్ల, జనవరి 10 : పురుగు మందుతాగి ఓ యువకుడు మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. పట్టణంలోని 10వవార్డు ఆంధ్రకేసరినగర్‌కు చెందిన మేకల చిట్టిబాబు (30) భార్యతో గొడవ పడటంతో ఆమె అలిగి పుట్టింటికెళ్ళింది. దీంతో మనస్థాపానికి గురై ఈనెల 8వ తేదీన మద్యంలో పురుగుమందు కలుపుకొని తాగాడు. స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించగా గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు అక్కడ నుంచి వచ్చిన రిపోర్ట్‌తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.



అనంతవరంలో నాటికల ప్రదర్శనకు సిద్ధమైన కళావేదిక

నేటి నుంచి అనంతవరంలో ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికల పోటీలు

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 10: ఐదు రోజులపాటు కళాభిమానులకు, కళాపోషకులకు, నాటక ప్రియులకు, యద్దనపూడి మండలంలోని అనంతవరం గ్రామంలో గురువారం రాత్రి ప్రారంభమయ్యే ఎన్టీఆర్ కళా పరిషత్ నాటిక పోటీలు కనువిందు చేయనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలనుంచి 15 నాటికల ప్రదర్శనలు సోమవారం రాత్రి వరకు ప్రదర్శించనున్నారు. నాటక రంగం మనుగడ ప్రశ్నార్థక మవుతున్న ప్రస్తుత పరిస్థితులలో అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళా పరిషత్ నాటికల పోటీలు ద్వారా రంగస్థల కళా కారులకు ప్రోత్సాహం, ఉత్సాహం తో పాటు నాటక రంగానికి ఊపిరిని అందించాలని తమ వంతు బాధ్యతగా కళా పరిషత్ వారు పోటీలను ఏర్పాటు చేయడం కళాకారులకు ఆనందంగా ఉంది. ఏప్రిల్ , మే నెలలో కళా పరిషత్‌లు పోటీలు ఏర్పాటు చేస్తాయి. అయితే అనంతవరం గ్రామంలోని ఎన్టీఆర్ కళా పరిషత్ సభ్యులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ పండుగకు ఇతర ప్రాంతాలలో నివసించే వారు తప్పని సరిగా వారి గ్రామాలకు వస్తారని, వారందరు నాటికలను తిలకించాలనే లక్ష్యంతో పోటీలను ఏర్పాటు చేశారు. అంతేగాకుండా ఏకంగా 5రోజులు నాటికల ప్రదర్శనను ఏర్పాటు చేయడం విశేషం.ఈ పోటీలలో ప్రదర్శించే ప్రతి నాటికకు పారితోషికంగా 20 వేల రూపాయలను అందజేస్తారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం మంచు, చలి ఉండటంతో రాత్రి సమయంలో నాటికలను తిలకించడానికి వచ్చే ప్రేక్షకులకు భోజన సౌకర్యంతో పాటు, ఇబ్బంది లేకుండా పై కప్పుగా షామియాలను ఏర్పాటు చేశారు. దాదాపుగా వెయ్యిమంది ప్రేక్షకులు నాటికలను తిలకించడానికి సభా ప్రాంగణం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళా పరిషత్ అధ్యక్షులు గుదే పాండురంగారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన అనంతవరం గ్రామంలో కళాపోషకులు, గ్రామ ప్రజలు, యువకులు సహకారంతో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.



మహా ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, కొమ్మి లక్ష్మయ్య నాయుడు

గ్రామాభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం

- మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు

కుంకలమర్రు(పర్చూరు), జనవరి 10: గ్రామాభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు అన్నారు. కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో చెన్నకేశవ రూపర్ డెవెలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రుల ఆర్థిక సహకారంతో రూ.1.50 కోట్లతో రూపుదిద్దుకున్న మహాప్రస్థానం ప్రారంభోత్సవం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు కామినేని శ్రీనివాసరావు, దగ్గుబాటి వెంకటేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన మహా ప్రస్థానాన్ని ప్రవాసాంధ్రులు రావి భాస్కర్‌రావు నేతృత్వంలో రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ విదేశాల్లో ఉన్నత స్థానంలో ఉండి పుట్టిన గ్రామానికి మేలు చేకూర్చాలన్న సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గర్వించ తగ్గ విషయం అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వాలు చేయలేని పనులను సైతం కలసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం పలువురికి ఆదర్శమన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రవాసాంధ్రులైన రావి భాస్కరరావు కుటుంబంతో తమకు మంచి స్నేహసంబంధాలు ఉన్నాయన్నారు. గ్రామానికి మేలు చేయాలన్న సంకల్పంతో అనేక సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, రావి శేషయ్య, వైదిన సంపత్, కొల్లా రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హిందూ శ్మశాన వాటిక ప్రాంగణంలో మొక్కలు నాటారు.

లారీ ఢీ కొని ద్విచక్రవాహనదారుడు మృతి



మధుబాబు (ఫైల్)

మార్టూరు, జనవరి 10 : లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతిచెందాడు. ఈ ఘటన మార్టూరు నుంచి రాజుగారిపాలెం వెళ్లే రోడ్డులో ఎస్టీ కాలనీ సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. మండలంలోని రాజుగారిపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి మధుబాబు (18)మార్టూరులోని ఒక పొగాకు కంపెనీలో సూపర్ వైజర్‌గా పని చేస్తున్నారు. సాయంత్రం పని ముగించుకొని రాత్రి సమయంలోద్విచక్రవాహనంపై రాజుగారిపాలెం వెళుతుండగా మార్టూరు నుంచి ద్రోణాదుల గ్రామానికి సిమెంటు లోడుతో వెళుతున్న లారీ ద్విచక్రవాహనదారుడిని ఢీ కొన్నది. ఈ ప్రమాదంలో బైక్ రోడ్డు పక్కన గుంతలోకి పడిపోగా మధుబాబు రోడ్డుపై పడగా అతని తలపై లారీ దూసుకుపోయింది. దాంతో మధు బాబు అక్కడికక్కడే మృతిచెందాడు. రాజుగారిపాలెంలోని కాశీలింగం, ధనలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు కాగా వారిలో పెద్దవాడు మధుబాబు. ఈ విషయంపై సమాచారం అందడంతో సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ప్రమాదానికి కారణమయిన లారీని అదుపులోకి తీసుకొని, మధుబాబు మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

రెండోరోజు సత్తాచాటిన యవన్‌ప్రాపర్టీస్, సౌత్‌జోన్‌జట్లు



రావినూతలలో రెండవరోజు పోటీలలో ఆడుతున్న సౌత్‌జోన్ చెన్నై , ఎస్ ఫైర్ లెవెన్ హైదరబాద్ జట్లు

మేదరమెట్ల , జనవరి 10: రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ భ్రమర సంక్రాంతి కప్ 2024 పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. బుధవారం రెండో ఉదయం జరిగిన పోటీలలో యవన్ ప్రాపర్టీస్ లెవెన్ హైదరాబాద్, సాయంత్రం జరిగిన పోటీలలో సౌత్ జోన్ సీసీ చెన్నై జట్లు విజయం సాధించాయి. ఉదయం యవన్ ప్రాపర్టీస్ లెవెన్ హైదరాబాద్, ఎంఆర్‌సీసీ లెవన్ చెన్నై జట్లు పోటీ పడ్డాయి. చెన్నై జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. యవన్ ప్రాపర్టీస్ లెవెన్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 117 పరుగులు సాధించింది. అనంతరం బ్యాంటింగ్‌కు దిగిన ఎంఆర్‌సీసీ లెవెన్‌చెన్నై జట్టు 16.4 ఓవర్లలోనే 10 వికెట్లు కోల్పోయి 80 పరుగులు సాధించింది. యవన్ ప్రాపర్టీస్ లెవన్‌జట్టు ఎంఆర్‌సీసీ లెవన్‌చెన్నైపై 37 పరుగులతో విజయం సాధించింది. యవన్ ప్రాపర్టీస్ లోని బౌలర్ వరుణ్ 3.4 ఓవర్లు బౌలింగ్ చేసి 8 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. మరో బౌలర్ షణ్ముక్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 22 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు.

సాయంత్రం జరిగిన పోటీలలో సౌత్‌జోన్‌సీసీ చెన్నై , ఎస్ ఫైర్ లెవెన్‌హైదరాబాద్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఎస్‌ఫైర్ లెవెన్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన సౌత్‌జోన్ సీసీ చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 155 పరుగులు సాధించింది. అనంతరం బ్యాంటింగ్‌కు దిగిన ఎస్‌ఫైర్ లెవన్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. సౌత్ జోన్‌సీసీ చెన్నై జట్టు 22 పరుగులతో విజయం సాధించింది. బుధవారం ఉదయం, సాయంత్రం జరిగిన పోటీలలో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న రెండు జట్లు ఓటమి పాలు అయ్యాయి. గురువారం ఉదయం సిక్కోలు సీతాస్ శ్రీకాకుళం, యువన్ ప్రాపర్టీస్ లెవెన్‌హైదరాబాద్ జట్ల మధ్య పోటీ జరుగుతుంది. సాయంత్రం సౌత్ జోన్ సీసీ చెన్నై , కోకా ఇన్‌ఫ్రా హైదరాబాద్ మధ్య పోటీలు జరుగుతాయని ఆర్‌ఎస్‌సీఏ చైర్మన్ కారుసాల నాగేశ్వరరావు(బాబు), కార్యదర్శి, కోశాధికారులు యడ్లపల్లి నరసింహారావు, కారుసాల ప్రతాప్‌లు తెలిపారు.

టిడ్కో ఇళ్ల పంపిణీ ఇక లేనట్టేనా..?



అద్దంకి సమీపంలోని శింగరకొండ వద్ద అర్ధంతరంగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్లు

- ఐదేళ్లుగా ఎక్కడి పనులు అక్కడే...
- లబ్ధిదారులకు ఎదురు చూపులే!

అద్దంకి, జనవరి10: టిడ్కో ఇళ్ల పనులు నిలిచిపోయి ఐదేళ్ళు కావస్తోంది. మధ్య మధ్యలో కొన్నిసార్లు పనులు పూర్తి చేయబోతున్నట్లు హడావుడి చేసినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో లబ్ధిదారులకు ఎదురు చూపులే మిగిలాయి. అద్దంకి పట్టణంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 960 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు మంజూరు చేశారు. అయితే 97 ప్లాట్లు రద్దు కావటంతో 863 మందికే ప్లాట్లు కేటాయించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోనే దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిర్మాణ పనులు పూర్తిగా నిలిపి వేశారు. అధికారులు పలుసార్లు లబ్ధిదారుల వివరాలు సేకరించి హడావుడి చేశారే కాని అసంపూర్తి పనులు మాత్రం పూర్తి చేయలేదు. వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణంపై చూపించిన శ్రద్ధ టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయటంపై చూపించలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇలా ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి.

ఇక రెండు, మూడు నెలలలో సార్వత్రిక ఎన్నికలు వస్తుండటంతో ఈ లోపు టిడ్కో ఇళ్ల అసంపూర్తి పనులు పూర్తి చేసే అవకాశం లేదు. ఎన్నికలు పూర్తయిన తరువాత కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో మాత్రమే టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. టిడ్కో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు జగనన్న కాలనీలలో ఇళ్లు మంజూరు చేయలేదు. దీంతో లబ్ధిదారులు నెలవారీ అద్దెలు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారు.

కొండమంజులూరులో ఉత్కంఠభరితంగా క్రికెట్ పోటీలు

హైదరాబాద్‌పై గెలుపొందిన బళ్లారి జట్టు

పంగులూరు, జనవరి 10 : మండలంలోని కొండమంజులూరులో కేసీసీ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టి- 20 క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. బుధవారం ఉదయం జార్ఖండ్ పై తలపడిన చైన్నై జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 163 పరుగులు సాధించింది. అనంతరం 164 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన జార్ఖండ్ జట్టు విజయం సాధించేందుకు ఆఖరి బంతికి రెండు పరుగులు సాధించాల్సి ఉండగా 4 పరుగులు సాధించి 166 పరుగులతో లక్ష్యాన్ని అధిగమించి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ జట్టులో యాష్‌యాదవ్ 53 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. సాయంత్రం మ్యాక్ క్రికెట్ క్లబ్ బళ్ళారిపై జడ్- 11 హైదరాబాద్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని 18 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 99 పరుగులు సాధించింది. అనంతరం 100 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన బళ్ళారి జట్టు 9.4. ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 100 పరుగులు సాధించి గెలుపును కైవసం చేసుకుంది.

నేడు తలపడనున్న జట్లు

గురువారం జరగనున్న పోటీలలో ఉదయం బెంగళూరుపై జార్ఖండ్ తలపడ నుండగా సాయంత్రం ఒంగోలు, బళ్లారి జట్ల మధ్య పోటీ జరుగుతుందని నిర్వాహకులు కరణం స్వామి తెలిపారు.



హైదరాబాద్ జట్టు బౌలింగ్‌ను ఛేదిస్తున్న బళ్లారి జట్టు బ్యాట్స్‌మన్

ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన అవసరం

అద్దంకిటౌన్, జనవరి 10: నూతన ఓటర్లు, వృద్ధులు, తెలియని వారందరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓటింగ్‌లో ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని గురించి మాస్టర్ ట్రైనర్లు ఆర్. శ్రీనివాసరావు, బి. ప్రసాద్, కె. పోతురాజులు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి, వృద్ధులకు ఎలక్ట్రానిక్ ఈవీఎం ద్వారా వేటు వేయడం, వాటి పని విధానం గురించి తెలియజేయడంలో భాగంగా 2023 డిసెంబరు 30 నుంచి జనవరి 22వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. దానిలో భాగంగా బుధవారం అద్దంకి మండలంలోని గోపాలపురం, శింగరకొండపాలెం, కొత్తరెడ్డిపాలెం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు బాషా, సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తాం

అద్దంకిటౌన్, జనవరి 10: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం నెల రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదని, మా న్యాయమైన డిమాండ్లను ఆమోదించకుంటే ఎన్నిరోజులైనా సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తేల్చిచెప్పారు. అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్ని 30 ఆకారంలో కూర్చొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డి. మనోలత, యం. రావమ్మ, ఎస్‌వీ లక్ష్మి, కె. రమాదేవి, లలిత, దుర్గ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీల నిరసన

బల్లికురవ : బల్లికురవ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం అన్ని గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. కొండాయపాలెం అంగన్ వాడీ కేంద్రం హెల్పర్ కొణిదెన అంజమ్మ బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా ఆమె మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు నాగమణి, సునంద, వెంకటరమణ, నిర్మలా, సరస్వతి, జ్యోతి చిన్నమ్మాయి. అరుణ తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో

చీరాలటౌన్ : సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు 30వ రోజు చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసంతరావు, ప్రమీల, సుజీవన, శిరీష, బ్యూలా, బుల్లెమ్మాయి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంగులూరులో..

పంగులూరు : తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీలు అన్నారు. పంగులూరులో రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం అంగన్‌వాడీలు తమ నిరసన కొనసాగించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మార్టూరులో

మార్టూరు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేవిధంగా సీఎం జగన్ మనసు మారాలంటూ బుధవారం మండల కాంప్లెక్స్ వద్ద అంగన్వాడీలు ప్రార్థనలు నిర్వహించారు. అంతేగాకుండా అంగన్వాడీలపై విధించిన ఎస్మా చట్టాన్ని ఉపసంహరించాలని వారు డిమాండు చేశారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల, రాణి, రాజేశ్వరి, అంజలి, బేబీ , రాజ్యం, లలిత పాల్గొన్నారు.



మార్టూరులో ప్రార్థనలు చేస్తున్న అంగన్‌వాడీలు

సంతమాగులూరులో షోకాజ్ నోటీసులు

సంతమాగులూరు : సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 134 మంది అంగన్‌వాడీ టీచర్లు, 130 మంది ఆయాలకు బుధవారం షోకాజ్ నోటీసులు అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల ఇంటికి వెళ్ళి నోటీసులను అందించారు. గ్రామ సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల సహకారంతో షోకాజ్ నోటీసులను అందజేసినట్లు ఐసీడీఎస్ సీడీపీవో డి. పద్మ తెలిపారు. నోటీసులు అందిన 10 రోజులులోగా సంజాయిషీ ఇవ్వాలని సీడీపీవో తెలిపారు.



చీరాల తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు



బల్లికురవలో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కారంచేడులో

కారంచేడు(పర్చూరు) : అంగన్‌వాడీల సమ్మె బుధవారంతో 30వ రోజుకు చేరింది. కారంచేడు తహసీల్దార్ కార్యాలయం మందు అంగన్‌వాడీలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.అలాగే పర్చూరులోని సీడీపీవో కార్యాలయం ముందు అంగన్‌వాడీలు బైఠాయించి నిరసన చేపట్టారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

హెల్పర్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

అద్దంకిటౌన్, జనవరి 10: అంగన్‌వాడీ హెల్పర్ కొణిదెల అంజమ్మ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ బెదిరింపులతో ఆందోళనకు గురైన బల్లికురవ మండలం కొండాయపాలెం అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్ అంజమ్మ తలలో నరాలు చిట్లి వైద్యశాలలో మృతి చెందిందన్నారు. ఆమె కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి జిల్లా జూనియర్స్ కబడ్డీ జట్లకు ప్రాపబుల్స్ ఎంపిక

చినగంజాం, జనవరి 10 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జూనియర్స్ బాలబాలికల కబడ్డీ జట్లకు ప్రాపబుల్స్‌ను బుధవారం ఎంపిక చేసినట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి సీహెచ్.పుల్లయ్య తెలిపారు. పాకల కరేడు, వేటపాలెం, చినగంజాం తదితర గ్రామాల నుంచి వచ్చిన 20 మంది బాలికలను జిల్లా జట్టుకు ప్రాపబుల్స్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. గిద్దలూరు, మార్కాపురం, చీరాల, పెదగంజాం, కొత్తపట్నం, చినగంజాం తదితర గ్రామాల నుంచి వచ్చిన 50 మంది బాలురలో 20 మందిని ప్రాపబుల్స్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన బాలికలకు పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బాలుర జట్టుకు చినగంజాం జడ్పీ పాఠశాలలో గురువారం నుంచి 18వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో ప్రతిభ చూపిన బాలబాలికల జట్లలో 12 మందిని తుది జట్లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. తుది జట్లకు ఎంపికైన జిల్లా బాలబాలికల కబడ్డీ జట్లు ఈ నెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాలబాలికల కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికైన బాలికల ప్రాపబుల్స్ జట్టు క్రీడాకారులను ఎంపీడీవో కే.స్వరూపరాణి, ఈవోపీఆర్డీ ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తిలు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.రామచంద్రరావు, చినగంజాం, పాకల, వేటపాలెం, దుద్దుకూరు జడ్పీ పాఠశాలల పీడీలు గంటా అంకమ్మ, హజరత్తయ్య, జే.శ్రావణి, ముంగర సురేష్‌బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో, ఈవోపీఆర్డీ

వెండి గద బహూకరణ



వెండి గదను అందజేస్తున్న హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి,శ్రీనివాసశర్మ దంపతులు

అద్దంకి, జనవరి10: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వంగల శ్రీనివాసశర్మ, హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసశర్మ, వెంకట జ్యోతిర్మయి 2-048 కిలోల బరువు గల వెండి గదను బహూకరించారు. శ్రీనివాసశర్మ, వెంకటజ్యోతిర్మయి దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈవో సుభద్ర, వేదపండితులు వంగల హరిశంకరావధాని, ప్రధాన పూజారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు అరటి పండ్ల పూజ

అమావాస్య సందర్భంగా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో గురువారం ఉదయం 8 గంటలకు అరటిపండ్ల పూజ జరుగుతుందని ఈవో సుభద్ర తెలిపారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి



విద్యార్థినికి నగదు బహుమతిని అందజేస్తున్న దాత హుస్సేన్

బల్లికురవ. జనవరి 10 : ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలని ఎంఈవో రమేష్ కోరారు. బుధవారం బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంతో చదవాలన్నారు. అనంతరం గత ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి దాత షేక్ హుస్సేన్ నగదు బహుమతిని అందించారు. అనంతరం ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానెట్ స్లాబుల లారీ సీజ్



పోలీసులు సీజ్ చేసిన గ్రానైట్ స్లాబుల లారీ

బల్లికురవ. జనవరి 10 : ఎలాంటి బిల్లులు లేకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించకుండా ఇతర రాష్ట్రానికి తరలిస్తున్న గ్రానైట్ స్లాబుల లారీని మంగళవారం అర్ధరాత్రి ఎస్‌ఐ వి. వేమన సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఎస్‌ఐ కథనం మేరకు వేమవరం జంక్షన్ నుంచి మహారాష్ట్రకు తరలి వెళుతున్న స్లాబుల లారీని నిలిపి తనిఖీ చేయగా లారీకి ఎలాంటి పత్రాలు లేవని, జీఎస్టీ కూడా చెల్లించలేదని వెల్లడైంది. దీంతో వెంటనే మైనింగ్ అధికారులకు సమాచారం అందించి లారీని స్టేషన్‌కు తరలించిన్నట్లు తెలిపారు.

క్రీడలతో స్నేహపూర్వక పోటీ తత్వం



క్రికెట్ పోటీలను బ్యాటింగ్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలరాం

చీరాల, జనవరి 10 : క్రీడలతో స్నేహపూర్వక పోటీతత్వం అలవడుతుందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్థానిక ఎస్‌ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన పోటీలలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్‌ఆర్ అండ్ పీఎం హైస్కూల్లో జరిగిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే కరణం బలరాం బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అంతకుముందు నియోజకవర్గంలో జరిగిన పలు కార్యక్రమాల్లో సంబంధీకులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

చినగంజాం, జనవరి 10 : మండలంలోని సంతరావూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్‌ఐ కే.సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సంతరావూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు బుధవారం తనకు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న శీలం అరుణ అనే మహిళను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద ఉన్న పది క్వార్టర్ బాటిల్స్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

వెంకటేష్‌ను పరామర్శించిన మిజోరం గవర్నర్



వెంకటేష్‌ను పరామర్శిస్తున్న మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు

చీరాల, జనవరి 10 : కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను బుధవారం మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు పరామర్శించారు. వెంకటేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మేదరమెట్ల , జనవరి 10: మేదరమెట్ల బైపాస్‌లో ఈ నెల 6 వతేదీ జరిగిన మోటర్ బైక్ ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఒంగోలుకు చెందిన ఓలా గ్రీక్(26) ఒంగోలు నుంచి బైక్‌పై అద్దంకి వెళ్తూ మేదరమెట్ల బైపాస్‌లో ప్రమాదానికి గురయ్యాడు. అప్పటి నుంచి ఒంగోలులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ నాగశివారెడ్డి తెలిపారు.

పైలాన్‌కింద యాచకుడు మృతి

మేదరమెట్లలోని పైలాన్‌కింద గుర్తు తెలియని యాచకుడు మృతి చెందాడు. బుధవారం చలనం లేకుండా పడివున్న యాచకుడుని గమనించిన స్థానికులు మేదరమెట్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు యాచకుడిని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

14న మల్లాయపాలెంలో పొట్టేళ్ల పందెం

బల్లికురవ. జనవరి 9 : మండలంలోని మల్లాయపాలెంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా శ్రీ కృష్ణయాదవ్ యూత్ ఆధ్వర్యంలో 14 వ తేదీన పొట్టేళ్ల పందెం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది. పోటీల్లో పాల్గొనే వారు ముందస్తుగా ఎంట్రీ ఫీజు రూ. 1,000 చెల్లించాని ఇతర వివరాలకు 6305433005, 9701169525 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహక కమిటీ తెలిపింది.

అందరినీ కలుపుకొని పోదాం



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో టీడీపీ నియోజకవర్గ యువనేత గౌరీఅమర్‌నాథ్

చీరాల, జనవరి 10 : టీడీపీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని కలుపుకు పోదాం. అదే మన విజయానికి సోపానం అవుతుందని టీడీపీ నియోజకర్గ ఇన్‌చార్జి ఎం.ఎం కొండయ్య తనయుడు గౌరీ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం జాండ్రపేట దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు చినమల్లవరంలో గొట్టిపాటి సమీక్ష

పంగులూరు, జనవరి 10 : పంగులూరు మండలం చినమల్లవరం గ్రామ టీడీపీ శ్రేణులతో ఎంఎల్‌ఏ గొట్టిపాటి రవికుమార్ గురువారం ఉదయం 9.30 గంటలకు సమీక్ష నిర్వహించనున్నారు. మార్టూరు మండలం జొన్నతాళి క్యాంప్ కార్యాలయంలో జరిగే ఈ సమీక్షకు గ్రామానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఏజంట్లు, పేజీ నేస్తం సభ్యులు విధిగా హాజరు కావాలని క్యాంప్ కార్యాలయ ప్రతినిధి తెలిపారు.